క్లుప్తంగా

బీజేపీ సభ్యత్వ నమోదు



సిరికొండ: మండలంలోని మైలారం గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేవైఎం మండలాధ్యక్షుడు రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్ క్యాక్రమంలో పాల్గొని, మాట్లాడారు. ఒక్కో బూత్ పరిధిలో వంద మందికి పైగా సభ్యత్వాలు చేయించాలని తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదుకు అమోఘమైన స్పందన లభిస్తోందన్నారు. రాజేశ్వర్‌రెడ్డి, రామస్వామి, గోవింద్, జనార్ధన్‌రెడ్డి, రాకేష్ పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన ఉండాలి

నిజామాబాద్‌నాగారం: ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ బివి కేశవులు అన్నారు. నగరంలోని ఖలీల్‌వాడీలో గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం తీవ్రమైన మానసిక ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు. రమేష్‌నాయక్, పాండు సురేష్, త్రిష, శిరీష, కావ్యజ్యోతి, శారద, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రతన్‌టాటాకు ఘన నివాళి



నిజామాబాద్‌నాగారం: పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి చెందడంతో గురువారం నగరంలో గురువారం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. నిర్వహించారు. ఈసందర్భంగా టాటా చిత్రపటానికి వారు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. రతన్ టాటా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని సంతాపం వ్యక్తం చేశారు.

బకాయిల వసూలు కోసం ఉద్యమిస్తాం

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన కోట్లాది రూపాయల బకాయిలను కొందరు ప్రముఖులు ఇవ్వకుండా ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని, వారిపై ఉద్యమిస్తామని బహుజన లెఫ్ట్‌పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో కొన్ని ప్రముఖ హోటల్స్, షాపింగ్ మాల్స్ హాస్పిటల్స్, బిల్డర్స్, పాఠశాలలు పన్నులను చెల్లించకున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్పొరేషన్‌కు రావాల్సిన కోట్లాది రూపాయల ట్యాక్స్ బకాయిలను వసూలు చేయడంలో అధికారులు మీనమేషాలు లెక్కించడం వల్ల మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి గండిపడుతోందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో మున్సిపల్ కార్పొరేషన్‌కు రావాల్సిన ట్యాక్స్ బకాయిల వసూలు కోసం ఆందోళన నిర్వహిస్తామన్నారు.

వీఆర్ఏల వారసులకు
నియామక ఉత్తర్వులు జారీ చేయాలి



నిజామాబాద్‌నాగారం: గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో81, 85 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ప్రస్తుత ప్రభుత్వం వెంటనే నియామక ఉత్తర్వులు ఇవ్వాలని వీఆర్ఏ వారసుల సంఘం జిల్లా నాయకులు గంగమల్లు అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం వారు మాట్లాడారు. ఇప్పటి వరకు జిల్లాలో 265మంది మరణించారని, అలాగే 25మంది వారసులు కూడా వివిధ కారణాల రీత్యా మరణించారన్నారు. వీఆర్ఏ వారసులకు నియామక పత్రాలు ఉత్తర్వులు ఇవ్వనందున తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. వెంటనే వారులకు న్యాయం చేయాలని కోరారు. కరుణాకర్, మోహన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోవాలి

ఆర్మూర్: భారత ప్రభుత్వం ఇజ్రాయిల్‌తో చేసుకున్న ఆయుధ వాణిజ్య ఒప్పందం రద్దు చేసుకోవాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం పాలస్తీనాపై దౌర్జన్యంగా మారణ హోమాన్ని సాగించే తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడుల్ని వెంటనే నిలిపివేయాలన్నారు. ఈమేరకు ఇటీవల ఐదు రాష్ట్రాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. నాయకులు దేవారం, సారా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘన్‌పూర్ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సుద్దపల్లిలో..



నగరంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



నగరంలోని ప్రొద్దుటూరి అపార్ట్‌మెంట్‌లో..

రామ రామ నే ఉయ్యాలో..



నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బతుకమ్మ సంబురాలు వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా గురువారం జిల్లాకేంద్రంతోపాటు, పలు మండలాల్లో సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు, యువతులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం సాయంత్రం వేళ ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేసి బతుకమ్మ పాటలు పాడుతూ.. ఆడారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి స్థానిక చెరువులు, కుంటల్లో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వెంట తెచ్చుకున్న సద్దులను తీసుకుని కుటుంబసభ్యులతో కలిసి ఆరగించారు. నగరంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మేయర్ నీతూకిరణ్ పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్



ధర్మారం(బి) గ్రామంలో..



సిరికొండలో..



న్యావనందిలో..



చంద్రాయాన్‌పల్లి గ్రామంలో..



బతుకమ్మలతో యువతులు



కోటగల్లిలో బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకెళుతున్న మహిళలు, యువతులు



నగరంలోని గాజులపేటలో..



పద్మానగర్‌లో..



యాదగిరిబాగ్‌లో..



గద్కోల్‌లో..



మారుతినగర్‌లో కుటుంబ సభ్యులతో మాజీ జెడ్పీటీసీ సుమనా రవిరెడ్డి



పడకల్‌లో..



బోర్గాం(పి)లో గ్రామంలో..



బతుకమ్మతో మేయర్ నీతూకిరణ్



సారంగాపూర్‌లో..



నగరంలోని మహాలక్ష్మి కాలనీలో..

నిజామాబాద్ నగరంలో బతుకమ్మలతో మహిళలు, యువతులు, చిన్నారులు..



















నగరంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

దుర్గామాతా నమోస్తుతే!







రాంపూర్‌లో బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు.. నగరంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవార్లు

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు దుర్గామాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈసందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అలాగే పలు మండపాల వద్ద అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

–సాక్షి నెట్‌వర్క్



ధర్మారం గ్రామంలో..



మోపాల్‌లో చండీయాగం నిర్వహిస్తున్న భక్తులు



ఆర్యనగర్‌లో పూజలు నిర్వహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



మోర్తాడ్: ఏర్గట్లలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గురువారం డీఎస్సీ అభ్యర్థులతో కలిసి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోమ దేవారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,900	వెండి (కిలో)	93,800
22 క్యారెట్స్	71,872		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	40	80
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	50	60	దోసకాయ	40	60
దొండకాయ	40	60	ఆలుగడ్డ	25	50
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	70	100	కరివేపాకు	40	70
మెంతికూర	70	100	చామగడ్డ	40	70
కొత్తిమీర	40	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఫిషియన్)

స్క్రీన్-1	విశ్వం(తెలుగు)-10.30 4.25 10.20 దేవర పార్ట్-1 (తెలుగు)- 7.10
స్క్రీన్-2	మా నాన్న సూపర్ హీరో -10.30,4.35 వేట్టయన్(తెలుగు)-1.30 7.30
స్క్రీన్-3	వేట్టయన్ - 10.30,4.20,10.30 మా నాన్న సూపర్‌హీరో - 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జిగ్రా(తెలుగు)-12.15 దేవర పార్ట్-1(తెలుగు)- 3.35 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-7.10 మార్టిన్(తెలుగు)-10.10
స్క్రీన్-2	విశ్వం(తెలుగు)-12.35 3.50 7.05 10.20
స్క్రీన్-3	వేట్టయన్(తెలుగు)-11.50,8.30,10.00 మార్టిన్(తెలుగు)-3.20
స్క్రీన్ -4	మార్టిన్(తెలుగు)-10.00 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-1.10 జిగ్రా(తెలుగు) -7.20
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	మార్టిన్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

ఉద్యోగ సంఘం బలోపేతానికి కృషి చేయాలి

పెర్కిట్(ఆర్మూర్): ఆదివాసి నాయపోడ్ ఉద్యోగ సంఘాన్ని బలోపేతం చేయడానికి ఉద్యోగులు కృషి చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్ అన్నారు. పెర్కిట్‌లోని భీమన్నగుడి వద్ద గురువారం సంఘ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని, ఎస్టీ వర్గీకరణ అంశంపై రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో చర్చించాలన్నారు. కార్తీక మాసంలో నిర్వహించే భీమన్న కల్యాణ ఉత్సవాలకు ఆదివాసీలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. విదేశాలకు వెళ్లే ఆదివాసి విద్యార్థులకు అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం అందేవిధంగా కృషి చేయాలని సూచించారు. నాయకులు లోలం గంగాధర్, శానం పవన్ కుమార్, మూడ అశోక్, పుట్ట రాజేశ్వర్, కొసెడుగు రవి, కొడ్రు నవీన్, ఐలాపూర్ రాజు, సంజీవ్, సాయి కుమార్, పుట్ట గంగాధర్, ప్రవీణ్ కుమార్, సుదర్శన్, నరేందర్ పాల్గొన్నారు.